క్లుప్తంగా

కిడ్నీ బాధితుడికి సాయం

టెక్కలి రూరల్: మండలంలోని నర్సింగపల్లి గ్రామానికి చెందిన పాట్నూరు లావన్న కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. దానికి తోడు చేతికి ఇన్ఫెక్షన్ అవ్వడంతో ఎటువంటి పనులు చేసుకోలేక ఇంటి పోషణకు ఇబ్బందులు పడుతున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న నర్సింగపల్లి రాంబాబు చారిటబుల్ ట్రస్ట్ నిర్వ హకుడు షణ్ముఖరావు వైద్యం ఖర్చుల నిమిత్తం రూ. పది వేల ఆర్థిక సాయాన్ని లావన్నకు మంగళవారం అందజేశారు.

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి గ్రామానికి చెందిన అట్టాడ వేణు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న సంతబొమ్మాళికి చెందిన యువజన సేవా సంఘం సభ్యులు రూ. పదివేల ఐదు వందలు సేకరించారు. ఈ మొత్తాన్ని వైద్య ఖర్చుల నిమిత్తం వేణుకు మంగళవారం అందజేశారు. యువజన సంఘ ప్రతినిధులు అట్టాడ సాయికుమార్, కూచెట్టి భానుప్రకాష్, కొన్న రాము, పప్పు భీమారావు, నారాయణ, గణపతి ఉన్నారు.

పీఏసీఎస్ పాలకవర్గం పదవీకాలం పొడిగింపు

నందిగాం: దిమిలాడ, లట్టిగాం పీఏసీఎస్‌ల పాలకవర్గం పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించారు. దిమిలాడ చైర్‌పర్సన్‌గా బాలక మధుసూదనరావు, సభ్యులుగా బొంగి మోహనరావు, రట్టి నాగరాజు, లట్టిగాం చైర్‌పర్సన్‌గా కురమాన బాలకృష్ణారావు, సభ్యులుగా కవిటి వీరన్న, బుడ్డ ధనుంజయరావులు నియామకం పొందారు. ఈ పాలకవర్గం 2024 జనవరి 31వ తేదీ వరకూ కొనసాగుతోంది.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి




సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

ఇచ్ఛాపురం రూరల్: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం క్షీణించకుండా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని పంచాయతీ కార్యదర్శులకు టెక్కలి క్లస్టర్ డీఎల్‌పీవో ఇప్పిలి వెంకటరమణ సూచించారు. స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో 21 పంచాయతీల కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా శ్రద్ధ వహించాలని, చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలన్నారు.

వంతెన పనులు పరిశీలన

ఇచ్ఛాపురం రూరల్: మండలం బహుదానదిపై కూలిన వంతెన స్థానంలో చేపడుతున్న ప్రత్యమ్నాయ వంతెన నిర్మాణ పనులను రోడ్లు, భవనాల శాఖ డీఈఈ ఎస్.రామినాయుడు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే నెలలో కూలిన వంతెన స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్‌ల కృషితో జిల్లా కలెక్టర్ రూ.40 లక్షలు మంజూరు చేశారన్నారు. అయితే పనులు మరింత నాణ్యవంతంగా చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ అదనంగా రూ.20 లక్షలు ఇవ్వడంతో పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి వాహనాల రాకపోకలకు అనుమతులు ఇస్తామన్నారు. ఆయన వెంట జేఈ మోహనరావు ఉన్నారు.

యువకుడ్ని బలిగొన్న కిడ్నీ మహమ్మారి



రమేష్ (ఫైల్)

వజ్రపుకొత్తూరు రూరల్: గరుడబద్ర గ్రామానికి చెందిన యువకుడు అర్లి రమేష్ (35) కిడ్నీ వ్యాధితో మంగళవారం మృతి చెందారు. కొన్నేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విశాఖపట్నంలో డయాలసిస్ చేయించుకునేవాడు. కాగా రమేష్ తల్లిదండ్రులు మీనాక్షి, దానేష్‌లు కూడా ఆరేళ్ల క్రితం కిడ్నీ వ్యాధితోనే ప్రాణాలు కోల్పోయారు. రమేష్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. ఈయన మృతిపై సర్పంచ్ గూడ గిరిజ, వైఎస్సార్‌సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, నరేష్, భాస్కరరావు, సంతోష్, కృష్ణ సంతాపం తెలియజేశారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

సోంపేట: వరి నారుమడుల సస్యరక్షణకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రాగోలు వరి పరిశోధన కేంద్రం, ఆమదాలవలస కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ పి.ఉదయ్, డాక్టర్ పి.అమరజ్యోతి, డాక్టర్ పీకే సంధ్యారాణి అన్నారు. మండలంలోని పాలవలస, పాత్ర కొండ గ్రామాల్లోని వరి నారుమడులను మంగళవారం స్థానిక వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది వానలు ఆలస్యంగా కురవడంతో నారు మొలకెత్తడం వివిధ దశల్లో ఉందన్నారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. పచ్చి రొట్ట ఎరువు దున్నే ముందు ఎకరానికి కనీసం 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ చల్లితే త్వరగా ఎరువుగా మారుతుందన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు, వ్యవసాయాదికారి బి.నర్సింహమూర్తి, వ్యవసాయ సహాయకులు ప్రవీణ్‌కుమార్, ఉషారాణి, రైతులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే వచ్చాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలసి లొద్దపుట్టి గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రిక గ్రామ సచివాలయ వ్యవస్థ అన్నారు. వీటి ద్వారా అన్ని రకాల సేవలను ప్రజలు స్థానికంగా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు తమ అవసరాల కోసం మండల కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడుగాపులు కాసేవారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నేరుగా ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్‌లు ఆశి సులోచన, కారంగి త్రినాథ్, నర్తు వరప్రసాద్, గుజ్జు ఢిల్లీరావు, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, పీఆర్ డీఏ ఎ.సూర్యప్రకాశరావు, జేఈ భగీరథ దొళాయి, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి సల్ల దేవరాజు, ఎంపీటీసీ సభ్యులు పిట్ట హేమలత, ఆశి మంధాకిని, చక్రవర్తి రెడ్డి, కౌన్సిలర్ బచ్చు జగన్, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తం, రాంపత్ని చిట్టిబాబు, పిట్ట మామయ్య, లోపింటి దీనబందురెడ్డి, ఆశి దాలయ్యరెడ్డి, తిప్పన నాగరాజు, కారంగి మోహనరావు, తిప్పన రామారావులు పాల్గొన్నారు.

4 లక్షల కొబ్బరి మొక్కలివ్వండి

- కలెక్టర్‌కు ఎమ్మెల్సీ రామారావు వినతి



కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: రాష్ట్రంలో రెండో కోనసీమగా గుర్తింపు పొందిన కవిటి ఉద్దానం ప్రాంత మండలాలకు నాలుగు లక్షల కొబ్బరి మొక్కల్ని పూర్తి రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు బిగొనపపుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్‌ను శ్రీకాకుళంలోని తన కార్యాలయంలో మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కవిటి మండలంలోని పలు గ్రామసచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని, బిగొనపపుట్టుగ సచివాలయంలో నిర్మిస్తున్న ఆర్బీకే ,హెల్త్‌క్లినిక్ భవనాలకు విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యం కల్పించాలని, రాపాకపుట్టుగ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో అదనపుభవనాన్ని మంజూరు చేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని రామారావు తెలిపారు.

మహిళా పోలీసులను హోంశాఖలోనే కొనసాగించాలి

- జెడ్పీ చైర్‌పర్సన్‌కు వినతి



జెడ్పీ చైర్‌పర్సన్ విజయకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కవిటి: గ్రామసచివాలయ వ్యవస్థద్వారా నియామకాలు పొంది గ్రామాల్లో శాంతిభద్రతల అమలు, ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిలో శ్రమిస్తున్న తమకు గతంలో మాదిరిగానే హోం శాఖ పరిధిలోనే కొనసాగించాలని నియోజకవర్గ మహిళా పోలీసుల సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కవిటి మండలం బల్లిపుట్టుగలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్‌లను మంగళవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నియామకాల నుంచే తమను హోం శాఖ పరిధిలో కొనసాగిస్తున్నారని..ఈ విధానాన్నే భవిష్యత్‌లో కూడా అమలు చేసి న్యాయం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను వివరించి న్యాయం చేయాలని ఆ సంఘం ప్రతినిధులు కోరారు.

సకాలంలో గృహ నిర్మాణాలు పూర్తి

- హౌసింగ్ సమీక్షలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయ



గృహ నిర్మాణశాఖ సిబ్బందితో సమీక్షిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గృహనిర్మాణశాఖ పరిధిలో చేపడుతున్న ఇళ్లను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని హౌసింగ్ జిల్లా పీడీ ఎన్ గణపతికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సూచించారు. బల్లిపుట్టుగలోని వారి నివాసంలో గృహ నిర్మాణశాఖపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు మండలాల్లో జరిగిన ప్రగతిపై చర్చించారు. ఈ నెల నాలుగో తేదీన శ్రీకాకుళం జెడ్పీ సమావేశ మందిరంలో ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమీక్షా సమావేశంలో అన్ని శాఖలకు సంబంధించిన ప్రగతిపై పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలన్నారు.

లంపీస్కిన్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



కోటబొమ్మాళిలో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: లంపీస్కిన్ వ్యాధిపై పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని టెక్కలి పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.జయరాజ్ అన్నారు. కోటబొమ్మాళి, చౌదరికొత్తూరు, చుట్టుగుండం, కన్నేవలస, సరియాపల్లి గ్రామాల్లో 421 పశువులకు లంపీస్కిన్ వ్యాధి నివారణా టీకాలు వేసే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారభించారు. గత ఏడాది ఇదే సీజన్‌లో లంపీస్కిన్ వ్యాధి ప్రబలిన నేపథ్యంలో ముందస్తుగా నివారణ టీకాలు వేసే ప్రక్రియను చేపడుతున్నామని.. పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మంద లోకనాథం, కురుడు, నిమ్మాడ, తిలారు పశు వైద్యులు లఖినేని కిరణ్‌కుమార్, కె.వెంకటేష్, ఎం.ప్రజ్ఞాచైతన్య, వెటర్నరీ సహాయకులు టి.శాంతారావు, వి.భానోజీరావు పాల్గొన్నారు.

జోరుగా పింఛన్ల పంపిణీ



కోటబొమ్మాళిలో వృద్ధురాలు మేడిబోయిన తాయారమ్మకు పింఛను అందజేస్తున్న వలంటీర్ గంధాపు ప్రశాంత్



మందస: బాలిగాంలో దివ్యాంగుడు జన్ని శ్రీకాంత్‌కు పింఛన్‌ను అందజేస్తున్న ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు



సోంపేట: వజ్రపుకొత్తూరు వెళ్ల చిడిపల్లి దమయంతికి పింఛన్ అందజేస్తున్న ఎర్రముక్కాం గ్రామానికి చెందిన వలంటీర్ శాంతి

సామాజిక పింఛన్ల పంపిణీ ప్రక్రియ మంగళవారం జోరుగా జరిగింది. తెల్లవారు జామునుంచే వలంటీర్లు తమ పరిధిలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేశారు. కొంతమంది వలంటీర్లు దూరప్రాంతాల్లో ఉంటున్న పింఛన్‌దారుల వద్దకు వెళ్లి డబ్బులను అందజేసి ఆదర్శంగా నిలిచారు.

బెంతు ఒరియాల ర్యాలీ



దీక్షలో బెంతుఒరియాలు

ఇచ్ఛాపురం: తమ సామాజిక వర్గానికి ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ బెంతుఒరియా కులస్తులు కోరారు. నియోజకవర్గంలోని బెంతు ఒరియా కులస్తులు రత్తకన్న గ్రామం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొళిగాం ఎల్‌సీ గేట్ మీదుగా పట్టణంలోని బస్టాండ్ కూడలి వరకు మంగళవారం ర్యాలీ చేశారు. అనంతరం తమకు న్యాయం చేయాలని కోరుతూ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తమకు సరైన కులధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో పిల్లలు ఉన్నతవిద్యను అభ్యసించాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ కార్యదర్శిగా సునీల్‌కుమార్



నియామక పత్రం అందుకుంటున్న సునీల్‌కుమార్

కాశీబుగ్గ: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) పలాస నియోజకవర్గ కార్యదర్శిగా బొంపల్లి సునీల్‌కుమార్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి రాము ఆదేశాలు జారీచేశారు. సునీల్‌కుమార్‌కు రాష్ట్ర అధ్యక్షుడు రాము, కార్యదర్శి కొమర దేవరాజులు నియమాక పత్రాని మంగళవారం అందజేశారు. పలాస యూత్ అసోసియేషన్‌లో ముఖ్యపాత్ర పోషిస్తూ, న్యాయవిద్యను అభ్యసిస్తున్న పలాస–కాశీబుగ్గ 20వవార్డు లేబరుకాలనీకి చెందిన సునీల్‌కుమార్ నియమాకంపై పలువురు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తామడ తులసి, మహేష్, గురుమూర్తి పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీ

సోంపేట: పలాసపురం రైతుభరోసా కేంద్రం వద్ద రైతులకు ఎరువుల పంపిణీని మంగళవారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు ఎరువులను అందజేయగా.. వ్యవసాయ సహాయకురాలు జీవిత పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పీఏగా వినోద్



టెక్కలి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు అఫీషియల్ పీఏగా కూన వినోద్‌ను నియమిస్తూ కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఉత్తర్వులు జారీ చేశారు. సంతబొమ్మాళి మండలం బోరుభద్ర పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న వినోద్‌ను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు పీఏగా నియమిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ర్యాలీ

టెక్కలి: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టెక్కలి డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులంతా మంగళవారం టెక్కలిలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక డీఈఈ కార్యాలయం నుంచి అంబేద్కర్ జంక్షన్ మీదుగా ఇందిరాగాంధీ జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగించి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. డివిజన్ పరిధిలోని జేఏసీ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి



ర్యాలీ చేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: మణిపూర్‌లో శాంతి నెలకునేలా చర్యలు తీసుకోవాలని భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.దానియెల్, రాష్ట్ర కో ఆర్డినేటర్ పి.రాజేంద్ర అన్నారు. మణిపూర్ సంఘటనను నిరసిస్తూ డోకులపాడులో శాంతి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుర్గారావు, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పి.సాంబమూర్తి, మండల అధ్యక్షుడు ఎ.విజయ్‌కుమార్ ఉన్నారు.

టెక్కలి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా సత్తారు సత్యం



సమన్వయకర్త దువ్వాడ వాణిని సన్మానిస్తున్న సత్తారు సత్యం, నాయకులు

టెక్కలి: టెక్కలి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సత్తారు సత్యం నియమితులయ్యారు. దీంతో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణిని మంగళవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి దుశ్శాలువతో సన్మానించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సత్యం చెప్పారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం పీఏసీఎస్ చైర్‌పర్సన్ కె.జగన్నాయకులు, టెక్కలి, సంతబొమ్మాళి మండల నాయకులు సత్తారు ఉషారాణి, ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, ఎస్.సోమేశ్వరరావు, కె.సతీష్, పి.రామకృష్ణ, కె.లక్ష్మి, బి.అప్పారావు ఉన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాల అందజేత

టెక్కలి మండలంలో పలు గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులను భర్తీ చేశారు. ఎంపికైన వారికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి నియామక పత్రాలను అందజేశారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బన్నువాడ సర్పంచ్ పి.మోహన్, నాయకులు పి.సుధాకర్, డి.పోలయ్య, శ్రీను, ఎం.గోపాలకృష్ణ ఉన్నారు. టెక్కలి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా నియామకమైన సత్తారు సత్యం కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఆమె భర్త డాక్టర్ రామ్మోహన్‌రావులను మర్యాద పూర్వకంగా కలిశారు.

భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

కవిటి: ప్రభుత్వం గ్రామసచివాలయ వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ కడియాల పద్మ అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మండలంలోని అన్ని సచివాలయాల్లో నూతన భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.సూర్యనారాయణ, మండల ఇంజినీర్ పి.ప్రవీణ్, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ పథకం ఇంజనీరింగ్ టెక్నికల్ అసిస్టెంట్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో 22 భవనాల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా.. అన్నిచోట్లా పనులు ప్రారంభమైనట్టు వెల్లడించారు. వీటిలో ఆరుచోట్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. మిగిలిన 16 భవనాలను సత్వరమే పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే జగనన్న కాలనీలు, ఇతర ప్రదేశాల్లో నిర్మిస్తున్న గృహనిర్మాణ శాఖ ఇళ్లకు సంబంధించి ఉపాధిహామీ పథకం ద్వారా 90 రోజుల పనుల కల్పన కచ్చితంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, పూడి నీలాచలం, ఎన్ని అశోక్, పాండవ శేఖర్ పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమఫలాలు

- 'సోంపేటలో గడప గడపకు మన ప్రభుత్వం'



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, సమన్వయకర్త సాయిరాజ్

సోంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ అవుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సాయిరాజ్ అన్నారు. సోంపేట సచివాలయం-1 పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేశారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం విజయ, సాయిరాజ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పాలకులు ఎన్నికలు గడిచిన తరువాత ఐదేళ్ల వరకు ప్రజలకు ముఖం చూపించేవారు కాదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు శతశాతం నెరవేర్చడంతో ధైర్యంగా గడపకు గడపకు వచ్చి ప్రభుత్వం చేసిన మంచిని తాము చెప్పగలుగుతున్నామన్నారు. ప్రజాసంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉప సర్పంచ్ ఎం.వెంకటరమణ, సుంకిడి సర్పంచ్ ఎస్.భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు పాడుగు కామేష్, ధర్మారావు, పార్టీ నాయకులు బీన ఢిల్లీరావు, నెప్రహా, ధర్మారావు, వెంకన్న, భీమారావు, డి.శ్రీను, ఈపరి రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ధర్నా



కాశీబుగ్గ: పలాసలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

కాశీబుగ్గ: తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు కోరారు. ఈ మేరకు పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలియజేశారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు మేరకు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి గేటువద్ద మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నెయ్యిల గణపతిరావు, కార్మిక నాయకుడు సీహెచ్ మురగన్, ఎస్.రమేష్, శంకర్, బి.కూర్మారావు, ఈశ్వరరావు, దివాకర్, తిరుపతి, సీతమ్మ, శకుంతల పాల్గొన్నారు. – ఇచ్ఛాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని పారిశుద్ధ్య కార్మికులు ముట్టడించారు. సిబ్బందిని లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. దీంతో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్ సమాచారంతో పట్టణ ఎస్‌ఐ కె.గోవిందరావు సంఘటనా స్థలానికి చేరుకొని కార్మికులను నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.

సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ దువ్వాడ



విశాఖపట్నంలో ఇనార్బిట్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సీఎంకు విన్నవించారు.

-టెక్కలి

నవరత్నాలతో ప్రతి కుటుంబంలో నవశకం

- టెక్కలి సమన్వకర్త దువ్వాడ వాణి
- గిరిజన గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'



జి.జగన్నాథపురంలో సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబంలో నవశకం మొదలైందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. జి.జగన్నాథపురం, పాలశింగి, పాత్రపురం , నరహరిపురం తదితర గిరిజన గ్రామాల్లో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని తెలియజేశారు. చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతంలో సంక్షేమ పథకం అందాలంటే నాయకుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత కలిగిన ప్రతికుటుంబానికి నేరుగా సంక్షేమ పథకాలు చేరువవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.రాకేష్, ఉప సర్పంచ్ ఆనంద్, సర్పంచ్‌లు ఆర్.జయమోహన్, జి.మోహన్‌రెడ్డి, నాయకులు పి.వీరవసంత్, ఎం.భాస్కర్, జగన్, జి.అప్పలరెడ్డి, ఎ.రాహుల్, పి.సుధాకర్, పి.శ్రీనివాస్, జె.చంద్రరావు, టి.లోకేశ్వరరావు, ఎ.రవికుమార్, బి.శ్రీను, సురేష్, వి.ఆదినారాయణ పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దండి

వజ్రపుకొత్తూరు: ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని డీఎల్‌పీఓ ఐ.వి.రమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణం, జగనన్న స్వచ్ఛ సంకల్పం, స్వామిత్ర ప్రగతిపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్యం క్షీణించకుండా చూడాలన్నారు. డీపీఆర్‌సీ రిసోర్సుపర్సన్ పేరాడ ఆనందరావు, ఈఓపీఆర్డీ డిక్కల తిరుమలరావు పాల్గొన్నారు.